
# చక్రాలు

తటవర్తి వీరరాఘవరావు



బ్రహ్మర్షి పత్రీజీ ఆశీస్సులతో....

# చక్రాలు



రచన & ప్రచురణ : తటవర్తి వీరరాఘవరావు

ప్రథమ ముద్రణ : అక్టోబరు, 2023
కాపీలు : 2,000


వెల : రూ. 40/-

పుస్తకముల కొరకు
**తటవర్తి వీర రాఘవరావు**
తటవర్తివారి వీధి, భీమవరం-1. ప॥గో॥జిల్లా. ఆం.ప్ర.
సెల్ : 9440309812
email : balajipyramid.bvrm@gmail.com

# విషయ సూచిక


| | |
|---|---|
| చక్రాలు | 3 |
| – మూలాధారం | 13 |
| – స్వాధిష్టాన | 14 |
| – మణిపూరక | 14 |
| – అనాహత | 15 |
| – విశుద్ధ | 15 |
| – ఆజ్ఞా | 16 |
| – సహస్రారం | 16 |
| నేను ఎవరు? | 19 |





బ్రహ్మర్షి పత్రీజీ ఆశీస్సులతో...
తటవర్తి వీరరాఘవరావు, శ్రీమతి రాజ్యలక్ష్మి దంపతులచే

**ఆత్మజ్ఞాన శిక్షణా శిబిరం**

*భీమవరంలో ప్రతీ నెలా 1, 2, 3 తేదీలలో పూర్తి రెసిడెన్షియల్ పద్ధతిన ఆత్మజ్ఞాన శిక్షణా శిబిరం నిర్వహించబడుతుంది. ఎన్ని రోజులు ధ్యానం చేసినా ధ్యానంలో పురోగతి సాధించలేనివారు, ఆలోచనలతో ఇబ్బంది పడేవారు ఈ శిబిరంలో పాల్గొంటే ఒకే సిట్టింగులో మూడు లేక నాలుగు గంటలు ధ్యానం చేయగల స్థితికి చేరుకుంటారు. పరిమిత సభ్యులకు మాత్రమే అవకాశం ఉన్నందున ముందుగా మీ పేర్లు నమోదు చేసుకోండి.*

*నిర్వహించు ప్రదేశం: శ్రీ వెంకటేశ్వరస్వామి వారి మందిరం, నరసింహపురం, ఉండి రోడ్, భీమవరం.*

*ప్రవేశం : మూడు రోజులకు భోజనం, వసతి ఉచితం*

వివరాలకు : ***తటవర్తి వీరరాఘవరావు,***
*తటవర్తి వారి వీధి, భీమవరం - 534 201.*
*సెల్ : 94403 09812, 94901 71853*


# చక్రాలు

లోకంలో చాలా మంది చక్రాల గురించి చెపుతూ వుంటారు. చక్రాలు ఏక్టివేట్ చేసుకోవాలంటారు. మన సొసైటీలో కూడా కొంతమంది చక్ర ధ్యానాలు చేయిస్తున్నారు. చాలా మంది ఈ ధ్యానాలకు ఎగబడుతున్నారు కూడా.

అందుచేత అసలు ఈ చక్రాలు అంటే ఏమిటి? చక్రాలు ఎన్ని? ఏ చక్ర స్థితిలో వున్నా వారి ప్రవర్తన ఎలా వుంటుంది? చక్రాలు ఎలా ఏక్టివేట్ అవుతాయి? అంతేకాదు చనిపోయిన తరువాత ఏ చక్ర స్థితిలో వున్న వారు ఏ లోకాలకు చేరుకుంటారు? అన్న విషయాలు తెలుసుకుందాం.

ముఖ్యంగా చక్రాలు 6 అని చెపుతారు.

7వది సహస్రార స్థితి అంటారు. అవి ఏమిటంటే? (1) మూలాధార, (2) స్వాధిష్ఠాన, (3) మణిపూరక, (4) అనాహత (5) విశుద్ధ (6) ఆజ్ఞ, 7వది సహస్రార స్థితి.




ఇంకొక విషయం ఏమిటంటే? చక్రాలు అంటే చాలామంది ఏమనుకుంటారంటే? ఏవేవో చక్రాలు ఉంటాయేమో అనుకుంటారు. చక్రాలు అంటే పత్రి గారు మనకు ఏం చెప్పారంటే? నాడీమండల కూడళ్ళు అని చెప్పారు. మన శరీరమంతా రెండు లక్షల నాడులు ఉన్నాయని, అవి కంటికి

కనిపించేవి కావు, వాటిలో 72,000 నాడులు చాలా ముఖ్యం అని అన్నారు. అవి శరీరమంతా  వుంటాయి, ఎన్నో రోడ్లు కలిస్తే, రోడ్ల కూడలి అంటాం. అలాగే నాడులు అటూ ఇటూ అల్లుకున్నప్పుడు అవి కలిసిన చోటును నాడీ మండల కూడళ్లు అంటారు, వాటినే చక్రాలు అని పిలుస్తారు. కూడళ్లు అంటే జంక్షన్ అని మనం తెలుసుకోవాలి.

కానీ ఈ చక్రాలు అనగానే అక్కడ ఏవో చక్రాలు ఉంటాయి అని, లేకపోతే ఏవో బీజాక్షరాలు వుంటాయి అని, లేకపోతే ఏవో బొమ్మలు, లేకపోతే ఇంకా ఏవో వుంటాయని అనుకుంటారు. కానీ ఏమీ వుండవు అని తెలుసుకోవాలి. మరి ఎందుకు ఈ చక్రాల గురించి చెప్తూ ఉంటారు? అంతేకాదు మనకి చక్ర ధ్యానాలు కూడా చేయించే వాళ్ళు వున్నారు. వారు ఏమంటారంటే? చక్ర ధ్యానంలో మీరు పార్టిసిపేట్ చేస్తే! మీ చక్రాలు ఆక్టివేట్ అవుతాయి, మీ కుండలినీ శక్తి పెరుగుతుంది, అది ఊర్ధ్వ ముఖంగా పయనించి ఫలానా చక్రాన్ని ఆక్టివేట్ చేస్తుంది అంటారు.

అంతేకాదు మణిపూరక చక్రం కానీ, అనాహత చక్రం కానీ, విశుద్ధ చక్రం కానీ, ఆజ్ఞ చక్రం కానీ, సహస్రారం కూడా మీకు ఆక్టివేట్ అయిపోతుంది అని చెప్తూ ఉంటారు. దానితో చాలా మంది ఆశపడి ఆ క్లాస్ కి వెళ్తేనే మనలో చాలా మార్పు వచ్చేస్తుందని భావిస్తూ ఉంటారు.

కానీ గుర్తు పెట్టుకోండి అవి చక్రాలు కాదు, చక్ర స్థితులు. అంటే ఆధ్యాత్మిక మార్గంలో అంటే ఈ ధ్యాన, జ్ఞాన మార్గంలో ప్రవేశించిన వాళ్ళు ఆధ్యాత్మికంగా అంటే ఆత్మపరంగా బాగా ఎదుగుతూ వుంటారు. ఎలా అంటే? చూడండి ఇప్పుడు మనం ధ్యానం చేస్తున్నాం, పుస్తకాలు చదువుతున్నాం, సాంగత్యం చేస్తున్నాం, సేవలు చేస్తున్నాం. అలా చేసేవారు కచ్చితంగా  జ్ఞానం సంపాదించుకుంటారు, ఎదుగుతారు.  గుర్తు పెట్టుకోండి ప్రతి మానవుని ఎదుగుదలని బట్టి వీడు ఈ చక్ర స్థితిలో వున్నాడు, వాడు ఆ చక్ర స్థితిలో వున్నాడు అని చెప్తూ ఉంటారు. అంతే తప్ప ఏదో ఒక్కరోజు ధ్యానం చేసినంత

మాత్రాన చక్రాలు యాక్టివేట్ అయిపోవు. వాళ్ళు అవి చెప్తూ వుంటే? వీళ్లు అలా ఫీల్ అవుతూ ఉంటారు, అలా జరిగినట్టుగా భావిస్తారు అంతే.

పత్రీజీ ఏమన్నారంటే? నిరంతర ధ్యాన సాధన వల్ల నాడీమండల ప్రక్షాళన జరిగితే మనకి శక్తులు, సిద్ధులు సిద్ధిస్తాయి, నిజానికి మూలాధార, స్వాధిష్ఠాన, మణిపూరక, అనాహత, విశుద్ధ, ఆజ్ఞ అనే పదాలు మనిషి యొక్క వివిధ మనోస్థాయిలని సూచిస్తాయి గాని అంతకన్నా ఏమిలేదు. ధ్యాన సాధన చేస్తూ ఆలోచనారహిత స్థితికి చేరుతూ వుంటే అపారంగా విశ్వశక్తి ప్రవేశించి మన పూర్వ పాపకర్మల ప్రతిరూపమైన మలిన నాడీమండలాన్ని శుద్ధి చేస్తుంది, ఈ ప్రక్షాళననే మిడిమిడి ధ్యాన అభ్యాసకులు కుండలిని ఉత్తేజితం అంటారు అని పత్రీజీ చెప్పడం జరిగింది.

ఇంకా కొంతమంది నాలో కుండలిని పైకి లేస్తున్నట్టుగా నాకు అనిపిస్తుందండి అని అంటారు. అప్పుడు ఆ మాస్టర్ ఏమంటాడంటే నీకు సహస్రారం యాక్టివేట్ అయిపోయింది, అని అంటాడు, అంతకన్నా ఆలోచించరు.

కాని నిజంగా సహస్రారం యాక్టివేట్ అయిపోతే, వీడు సహస్రార స్థితికే చేరుకుంటే, వీడి ప్రవర్తన ఎలా ఉండాలి? వీడి స్థితి ఎలా ఉండాలి? కానీ అవన్నీ చూసుకోరు. కానీ ధ్యానం చేయడం వల్ల నెమ్మది, నెమ్మదిగా ప్రవర్తనలో మార్పు వస్తుంది, జ్ఞానంలో మార్పు వస్తుంది, అలా మార్పు వచ్చే కొద్దీ వారి ప్రవర్తన ఏ చక్ర స్థితికి తగ్గట్టు ఉంటే? వారు ఆ చక్ర స్థాయికి చేరుకున్నట్టు లెక్క.

చూడండి మనం నాలుగు రకాల గుణాలు గురించి చెప్పుకున్నాం. అవి తమోగుణం, రజోగుణం, సాత్విక గుణం, నిర్గుణం. ఇప్పుడు ఎవరు తమోగుణంలో ఉన్నవారు అన్నది మనం ఎలా తెలుసుకుంటాం? అంటే ఎప్పుడూ బద్దకించే వాడు, తిండికి ప్రాముఖ్యం ఇచ్చేవాడు, ఏ పని చేయనివాడు, తమోగుణ లక్షణంలో ఉన్నట్టు.

అలాగే ఎవడైనా అహంకారంతో, గర్వంతో నేను, నేను అని విర్రవీగుతూ వుంటే? వాడు రజోగుణం లో ఉన్నాడు అని చెప్పుకుంటాం. ఎవరైతే సేవలు చేస్తూ ఉంటారో వాళ్లు సాత్విక గుణంలో ఉన్నాడు అని చెప్పుకుంటాం. అంటే వాడి యొక్క పనులను బట్టి వాడు ఏ గుణంలో ఉన్నాడో చెప్పుకుంటాం.

అలాగే వాళ్ల పనులను బట్టి వీడు ఈ చక్ర స్థితిలో ఉన్నాడు అని చెపుతారు. అలా ఒక్కొక్క గురువు, వాళ్ళ స్థితిని చక్రాల్లో చెప్తే! ఇంకొక గురువు గుణాల్లో చెప్తారు.

ఇప్పుడు కొత్తగా  డిఎన్ఏ యాక్టివేషన్ క్లాస్ అని చెపుతున్నారు. అసలు డిఎన్ఏ అంటేనే సరియైన అర్థం ఎవరికి తెలియదు.  వాళ్లు ఏదో క్లాస్ పెట్టడం వీళ్ళు ఏదో ఎగబడటం తప్ప ఏమీ లేదు. ఏమంటారంటే? మా క్లాస్‌కు వస్తే నువ్వు 3 డైమెన్షన్ నుంచి 12 డైమెన్షన్ కి వెళ్ళిపోతావు అంటారు. వీడు త్రీ డైమెన్షన్ లో నుంచి ఫైవ్ లోకి వెళ్లడానికే ఈ జన్మ చాలదు, మరి 12 డైమెన్షన్‌కు ఎలా వెళ్ళిపోతాడు?  ధ్యానంలో ఒక గంట, రెండు గంటలు కూర్చుంటే 5th డైమెన్షన్ లోకి వెళ్లి పోయి మళ్ళీ ఇంకో రోజు కూర్చుంటే 7th లోకి వెళ్ళిపోయి,  అలా టెన్త్ లోకి వెళ్ళిపోతే ఇంకెందుకు?

ఏదో  వాళ్లు చెబుతున్నారు, వీళ్లు ఎగబడుతున్నారు.  వీటి గురించి ఆలోచించరు. 5  డైమెన్షన్స్ లోకి కనుక మనం వెళితే మనం ఎలా వుంటాం? మన అలవాట్లు ఎలా ఉంటాయి? మన ప్రవర్తన ఎలా ఉంది? మన పనులు ఎలా ఉన్నాయి? అన్నవి చూసుకోరు.

అసలు ఆ స్థితిలో ఉన్న వాళ్ళు ఎలా ఉంటారు? అన్నది తెలుసుకుని, అలా మనం తయారైనప్పుడు మనం వెళ్లినట్టు లెక్క. అంతేకానీ ఊరికే కాసేపు ధ్యానంలో కూర్చుని నువ్వు 12 డైమెన్షన్‌లోకి  వెళ్లిపోయావు అంటే వెళ్ళినట్టా? కాదు కదా?

అందుచేత తెలుసుకోండి మీ స్థితిని తెలపడానికి కొంతమంది

డి.ఎన్.ఎ. అని చెప్తారు. కొంతమంది చక్రాలు చెప్తారు. కొంతమంది గుణాలు చెప్తారు మనం ఎక్కువ గుణాల్లోనే చెప్పుకుంటూ వుంటాం. భగవద్గీతలో గుణాల గురించే చెప్పబడింది. పత్రి గారు కూడా ఎక్కువ గుణాల గురించే చెప్తారు, ఫోకస్ చేస్తారు. అందుకే మనం కూడా గుణాల గురించే చెప్పుకుంటాం. కొంతమంది చక్రాల మీద ఫోకస్ చేస్తారు, అందుకే ఈ చక్రాల పిచ్చ ఎక్కువగా ఉన్నవాళ్లకి పత్రి గారు ఏమి చెప్పారంటే? అసలు చక్రాలు అంటూ ఏమి వుండవు, అవి నాడీ మండల కూడళ్ళు అని చెప్పారు. ఆ చక్ర స్థితిలో ఉన్నవాళ్లు ఎవరు ఎలా ఉంటారో అన్నది కూడా ఆయన వివరించడం జరిగింది. అందుచేత ఆ విషయాలన్నీ వివరంగా తెలుసుకుందాం.

అందుచేత ముందు చక్రాలు అంటే మానవుని యొక్క స్థాయిని తెలిపే సూచికలు అని మనం తెలుసుకోవాలి. ఈ చక్ర స్థితిలో మార్పు అంటే ఒక చక్రస్థాయి నుంచి ఇంకో చక్రస్థాయికి చేరుకోవడం అన్నది కొన్ని జన్మలు ఖచ్చితంగా పడుతుందని తెలుసుకోవాలి. అంతేగాని ఏదో గైడింగ్ మెడిటేషన్ లో కూర్చొని, నీ చక్రం యాక్టివేట్ అయ్యింది అని వూహించుకో! అని అనుకోగానే అయిపోతుందని నమ్మేవాడికంటే మూర్ఖుడు ఎవడు ఉండడు.

ఎందుచేతనంటే? నేను ధ్యానంలోకి వచ్చిన కొత్తలో ధ్యానం బాగా చేసేవాడిని. అప్పుడు నాకు రెండుకళ్ళమధ్యలో అంటే భృగు స్థానంలో కొంచెం లాగినట్టు అనిపించేది. అప్పుడు సీనియర్ మాస్టర్స్ ని అడిగితే! మీకు థర్డ్ ఐ యాక్టివేట్ అవుతుందన్నదానికి ఇది సూచిక అన్నారు. అప్పుడు చాలా ఉబ్బిపోయాను. ఓ! అలా అయితే అప్పుడే మనకి థర్డ్ ఐ యాక్టివేట్ అయిపోతుందన్నమాట అని చాలా పొంగిపోయాను. కాని ఎన్నాళ్ళు కూర్చున్నా ఓపెన్ అయ్యి చావదే! ఏంటి వాళ్ళు అలా అన్నారు? ఏమీ అవ్వలేదు అని అనుకున్నాను.

కొన్నాళ్ళకి ఈ లాగడం ఆగిపోయింది. ఇక థర్డ్ ఐ గొడవ వదిలేశాను. అప్పటి నుంచి ఇప్పటిదాకా థర్డ్ ఐ లేదు, కానీ వాళ్లు అలా చెప్పడం వల్ల ఆ

భ్రాంతిలో పడిపోయాను.

ఎందుకు చెబుతున్నానంటే? గైడింగ్‌లో ఆ రకంగా చెప్తూ ఉంటే? చాలా మందికి మనసులో అయిపోయిందేమో అనే భావం బాగా పెరిగి, సబ్ కాన్షియస్ మైండ్ స్టేజీలో అది అయినట్టుగా వాళ్లకు అనిపిస్తుంది.

చూడండి మనకి స్వప్నావస్థలో అన్నీ జరుగుతున్నట్టుగా కనిపిస్తాయి. కాని మెలుకోగానే ఏమీ వుండవు.

అలాగే గైడింగ్ లో కూర్చున్నప్పుడు సబ్ కాన్షియస్ లోకి వెళ్ళినప్పుడు మనం అనుకున్నవి జరిగినట్టుగా అనిపిస్తూ ఉంటుంది. కాని కళ్ళు తెరవగానే ఏమీ వుండవు.

చూడండి కల వచ్చినప్పుడు నిజంగా జరుగుతున్నట్టుగానే ఉంటుంది, కారు కొన్నట్టు, లేకపోతే ఏదో కోట్లు సంపాదించేసినట్టు, పెద్ద మేడ కట్టినట్టు, లేకపోతే కలెక్టర్ అయినట్టు, కల జరుగుతున్నంతసేపు ఫీల్ అవుతాము, చాలా గర్వపడతాం. కాని నిద్రనుండి లేవగానే ఏమీ వుండవు. ఏంటి! ఇదంతా కలేనా? నిజం కాదా? నేను నిజంగా జరిగింది అనుకున్నానే! అని అంటాం.

అలాంటివే గైడింగ్ లో వచ్చే అనుభవాలన్నీ. ఇప్పుడు మన సొసైటీలో చాలామందికి వచ్చే అనుభవాలన్నీ ఇలాంటివే! అంతకన్నా ఏమి లేదు. ఆ మాస్టర్ కనబడ్డాడు, ఈ మాస్టర్ కనబడ్డాడు, బాబాజీ వచ్చాడు, శివుడు వచ్చాడు లాంటి వన్నీ సబ్ కాన్షియస్ మైండ్ లో అనిపించేవే! అంటే స్వప్నావస్థలో కనిపించే కలల్లాంటివే ఇవి కూడా.

కల జరుగుతున్నంతసేపు ఎలా నిజమని అనిపిస్తుందో! గైడింగ్ లో సబ్ కాన్షియస్ స్టేట్ కి వెళ్ళినపుడు అనిపించేవి అంటే వచ్చే అనుభవాలు అన్నీ అలాంటివే! నాకు జరిగిందండి అని అంటారు. కానీ అది కల లాంటివే అని తెలుసుకోండి.

మీ జ్ఞాన పరిధి పెరిగితే ఇవన్నీ అర్థం అవుతాయి, లేకపోతే అనుభవాలన్నీ నిజం అనుకుంటారు. పత్రిగారు ఎంకరేజ్ చేయడానికి అలా

ప్రోత్సహిస్తారు అంతే!

ఓ రోజు నేను హైదరాబాదులో పత్రి గారి ఇంటికి వెళ్లాను. ఆయన ఒక్కరే ఉన్నారు. కాసేపటికి ఒక ఆవిడ వచ్చింది. ఆవిడ పత్రి గారి దగ్గర కూర్చుని పత్రిసార్ తో ఎన్నో అనుభవాలు చెప్పుకొస్తుంది, నాకు పిచ్చెక్కి పోతుంది, అమ్మ బాబోయ్ ఇన్ని వచ్చేశాయా ఈవిడకి అని. ఒక్కొక్కటి ఆశ్చర్యంగొలిపే అనుభవాలన్నీ చెప్తూ ఉంటే? పత్రిగారు కాసేపు విన్నారు. ఆవిడ బోరు ఆయన సహించలేక పోయినట్టున్నారు... ఆయన ఏమన్నారంటే? అమ్మ నీకు ఎన్ని అనుభవాలు వచ్చినా అవేమీ పెద్ద లెక్కేం కాదు. చూడు పంది కనిపించింది. ఏంటి గొప్ప? లేకపోతే కృష్ణుడు కనబడ్డాడు. ఏంటి గొప్ప? అది కాదు నీకు కావలసింది... నిజంగా నీకు కృష్ణుడే కనిపిస్తే! కనిపించాడు అని పొంగిపోవడం కాదు... కనిపించినప్పుడు ఆ కృష్ణుడి మెడలో హారాలు వున్నాయా? ఏ హారంలో ఏ రంగు రాళ్లు ఉన్నాయి? అవి ముత్యాలా? రాళ్ళా? అన్నది చూడగలగాలి. అంత లోతుగా నువ్వు గమనించగలిగితే నీ ధ్యాన స్థితి బాగా పెరిగినట్టు లెక్క అని అన్నారు.

అలాగే పంది కనిపించింది ఆ పంది ఎక్కడుంది? బురదలో ఉందా? నేల మీద ఉందా? దాని గోళ్ళు ఎలా ఉన్నాయి? లేకపోతే దాని వెంట్రుకలు ఎలా ఉన్నాయి? అన్నది డీటెయిల్ గా నువ్వు చూసుకో గలిగితే! అప్పుడు నువ్వు ధ్యానంలో బాగా ఎదిగినట్టు. ఏదో అది కనిపించింది, ఇది కనిపించింది అంటే? ఏంటి కనిపిస్తే? అని చెప్పి సార్ తిట్టారు.

పత్రీసార్ అలా అన్న తర్వాత అనుభవాలు పెద్ద గొప్పవేమి కావు అని అర్థమైంది. ఏవో అనుభవాలు కలిగినంత మాత్రాన మనమేమి గొప్ప వాళ్ళు అయిపోయినట్టు కాదు అన్నది బాగా అర్థమయ్యింది. అప్పటినుంచి నేను అనుభవాలకు ప్రాముఖ్యం ఇవ్వలేదు.

అప్పటినుంచి మనం ఎంత ఎదిగాము? అంటే మన ప్రవర్తనలో ఎంత మార్పు వచ్చింది? మనం జ్ఞానం ఎంత సంపాదించుకున్నాం? దానికి తగ్గ

మార్పు మనలో వచ్చిందా? లేదా? అన్నది ముఖ్యం కానీ, ఇవన్నీ మనకు ముఖ్యం కాదు అన్నది నేనప్పుడు అర్థం చేసుకోగలిగాను. అదే అందరికీ చెప్తున్నాను. ఇప్పటికి కూడా ఎవరు అనుభవాలు చెప్పినా... ఎందుకు ఇవన్నీ... నీ ప్రవర్తన లో ఏం మార్పు వచ్చింది? నువ్వు ఎన్ని తప్పులు సరిచేసుకున్నావు? నీ జ్ఞానం ఎంత పెరిగింది? అన్నది చూసుకో అంటాను. అవేమి లేకుండా నాకు అది వచ్చింది, వీడు కనబడ్డాడు, వాడు కనిపించాడు అని అంటే వాటి వల్ల ఉపయోగం ఏమిటి? అంటాను.

నీకు మూడో కన్ను వస్తే ఎవరికి కావాలి? ఆరో కన్ను వస్తే ఎవరికి కావాలి? అవెందుకు? అసలు నీ ప్రవర్తనలో ఎంత మార్పువచ్చింది? అదిచూసుకో అంటాను.

నాకు ఒకావిడ ఫోన్ చేసింది. ఆవిడ ఏమందంటే? ధ్యానంలో నాకు వెనకాల దేవుళ్లకు వచ్చినట్టుగా నాలుగు చేతులు వచ్చాయండి అని అంది. నాకు థర్డ్ ఐ కూడా ఓపెన్ అయ్యిదండి అని ఏవేవో చెప్పింది. ఇంకా ఏమందంటే? ఎవరో నన్ను చాలా బాధిస్తున్నట్టుగా అనిపిస్తుందండి అని అంది.

కాసేపు విన్నాను. తరువాత అమ్మా ఇవన్నీ నాకు ఎందుకు చెప్తున్నావు? అని అన్నాను. అంటే? మళ్లీ ఏదో ప్రాబ్లం చెప్పింది. అప్పుడు నేను మరి నీకు ఇన్ని అనుభవాలు వస్తున్నాయి, నీ థర్డ్ ఐ ఓపెన్ అయిపోయింది, మరి నువ్వు నీ సమస్యల గురించి నాకు ఎందుకు చెప్తున్నావు? ఈ స్థాయికి ఎదిగిన దానివి నీ సమస్యను నీవు పరిష్కరించుకోలేవా? నాకు చెప్తున్నావేమిటి? అన్నాను.

అప్పుడు ఆమె మీరు పెద్దవారు అని చెబుతున్నాను అంది. మరి నేను పెద్దవాడిని అంటున్నావు. నాకు అనుభవాలు ఏమి లేవే? నేను పెద్దవాడిని ఎలా అవుతాను? అన్నాను. లేదండి మీరు చెప్పగలరు అంది.

అప్పుడు చెప్పాను అమ్మా తెలుసుకో! అనుభవాలన్నీ మనస్సు యొక్క మాయాజాలం తప్ప ఇంకేమీ కాదు. నీకు అలా అనిపిస్తుంది తప్ప, అవేమి

కనిపించినట్టు కాదు. నువ్వు కళ్ళు తెరిస్తే అవన్నీ వుండవు. సబ్ కాన్షియస్ మైండ్ లో అనిపించింది అంతే! కనిపించడం అంటే మీరు కాన్షియస్ మైండ్ లో అంటే మీరు మేలుకుని ఉన్నప్పుడు ఏది చూసినా అది కనిపించినట్టు.

చూడండి ఇవన్నీ అజ్ఞానంలో ఉండి, ఏవేవో పుస్తకాలు చదివి చెబుతారు తప్ప, జ్ఞానంలో చెప్పేవి కాదు. మళ్ళీ ఆవిడను అడిగాను, మరి పత్రిగారి పుస్తకాలు ఏమైనా చదివావా? అన్నాను. నీ దగ్గర ఎన్ని పుస్తకాలు ఉన్నాయి? అన్నాను. ఒక్కటి కూడా లేదు అంది. మరి ధ్యానంలోకి వచ్చి ఇన్నాళ్లయ్యింది అంటున్నావు, ఇన్ని అనుభవాలు చెప్తున్నావు, పత్రిగారి పుస్తకం ఒక్కటి కూడా నువ్వు కొనుక్కోలేదా? అన్నాను. చాలా ఆశ్చర్యపోయాను, ఇంకెందుకమ్మా నువ్వు ధ్యానంలోకి వచ్చి. ఎవడెవడో చెప్పినవన్నీ విని, ఏవేవో ఫీలైపోతూ గందర గోళంలో పడి, కన్ఫ్యూజన్ అయిపోతున్నావు తప్ప, నీవ్వు ఇందులోకి వచ్చి కూడా ఏమి ఉపయోగం లేకుండా తయారు అయిపోయావు అన్నాను.

నేను ఒక్కటే చెబుతున్నాను అనుభవాలన్నీ ప్రక్కన పెట్టు. ముందు పత్రి గారు చెప్పిన ఈ 4 చెయ్యి అన్నాను.

1. "శ్వాస మీద ధ్యాస" పెట్టి ధ్యానం చెయ్యి, దానితోపాటు సాత్వికమైన శాకాహారం తీసుకో.

2. పత్రి గారి పుస్తకాలు చదువు.

3. ఆత్మజ్ఞాన సందేశాలు విను. అంటే భీమవరంలో జరిగే ఆత్మజ్ఞాన శిక్షణా శిబిరాలు లాంటివి.

4. నీకు వీలైనంత ఆత్మ సేవలు చెయ్యి.

అలా చేస్తే నీకు తెలియకుండానే కొన్నాళ్ళకు గొప్ప మార్పులు వస్తాయి.

ముందు నీ బుద్ధి వికసిస్తుంది, తరువాత జ్ఞానం కలుగుతుంది. ఇదే నేను ప్రతి ఒక్కరికి చెప్పేది. బుద్ధి వికసిస్తే మీరు ప్రతీ దాన్ని అర్థం చేసుకోగలుగుతారు, విశ్లేషించుకోగలుగుతారు, ప్రతీదాని వివరణ తెలుసుకుంటారు. ఏది కరెక్ట్, ఏది కరెక్టు కాదు అన్నది బాగా తెలుస్తుంది.

మన సొసైటీలోనే ఎన్నో రకాలుగా చెప్పేవాళ్ళు ఉన్నారు. ఒక విషయాన్ని ఒకరు ఒకరకంగా చెప్తే, ఇంకొకరు దానికి భిన్నంగా చెప్తారు. వినేవాళ్ళు కన్ఫ్యూజ్ అయిపోతారు. ఆయనది కరెక్టా? ఈయనది కరెక్టా? అని, అలాంటిది వచ్చినప్పుడు  మీరు సరైనది నిర్ణయించుకోగలిగితే? మీ బుద్ధి బాగా పనిచేస్తున్నట్టు. ఆ స్థాయికి రాగలిగితేనే చాలా గొప్ప. అందుచేత "శ్వాస మీద ధ్యాస" పెట్టి ధ్యానం చేసినప్పుడు మీకు తెలియకుండానే మీ మనసు శుద్ధమై, మీ ప్రవర్తనలో ఎంతో మార్పు వస్తుంది.

ఇంతకు ముందు మనం చనిపోయిన తర్వాత పైన ఎన్నో లోకాలు వున్నాయని, భూమి మీద చేసే కర్మలని బట్టి, చేసే సాధనని బట్టి పరంలో పొందే లోకాలు ఆధారపడి ఉంటాయని చెప్పుకున్నాం. ముఖ్యంగా ఒక విషయం మీద అంటే జనాలోకం మీద ఎక్కువ ఫోకస్ చేసాం.

ఏమిటంటే? జనాలోకం కింద భూలోకంతో సహా మూడు లోకాలు ఉంటాయి, జనాలోకం పైన ఇంకొక మూడు లోకాలున్నాయి అని చెప్పుకున్నాం. క్రింద ఉండే మూడు లోకాలు భూలోకము, భువర్ లోకము, సువర్లోకం అని పైన ఉండే లోకాలు మహాలోకం, తపోలోకం, సత్యలోకం అని చెప్పుకున్నాం. అంటే మధ్యలో వుండే లోకమే జనాలోకమని తెలుసుకోవాలి.

జనాలోకం క్రింద ఉన్న లోకాల్లోకి చేరుకున్న వాళ్ళు, జనాలోకానికి వెళ్ళి, మళ్లీ భూమ్మీదకి తిరిగి వస్తుంటారు. వీళ్ళు ఆ పైలోకాలకు వెళ్ళలేరు. కానీ ఎవరైతే ఈ జనాలోకం దాటి పై లోకాలకు వెళ్లగలుగుతారో వాళ్లు చాలా గొప్ప వాళ్ళు, చాలా అదృష్టవంతులు అని చెప్పుకున్నాం. అందుచేత ఎవరైనా సరే జనాలోకం దాటి పైన వున్నటువంటి ఆ ఉన్నత లోకాలు చేరుకునే ప్రయత్నం చేయాలి. గుర్తుంచుకోండి కృషి చేస్తే సాధించలేనిది ఏదీ లేదు, కష్టపడితే ఫలితం ఎందుకు దక్కదు? అందుచేత మీరు ఈ విషయం తెలుసుకుని, ఇప్పుడు చేస్తున్న దానిమీద కొద్దిపాటి కృషి చెయ్యాలి. మీరు కృషి చేసేకొద్దీ జనాలోకం దాటే అవకాశం కొద్ది, కొద్దిగా పెరుగుతుంది.

పత్రిగారు చెప్పినట్టు సాధన, స్వాధ్యాయం, సాంగత్యం, ఆత్మ సేవల ద్వారా ఖచ్చితంగా ఎంతో జ్ఞానం సంపాదించుకుంటారు. అంతే కాదు వారిలో వుండే చెడును సరి చేసుకుంటారు, అలా ఎంతో మార్పు తెచ్చుకుంటారు. ఇదంతా ఎదుగుదల క్రింద లెక్క.

మీరు ఎదిగే కొద్దీ మీ చక్ర స్థితులలో మార్పు వస్తుంది. చనిపోయిన తరువాత మీరు చేరుకునే లోకాలు ఆధారపడి వుంటాయి.

అందుచేత అవన్నీ ఇప్పుడు తెలుసుకుందాం. చక్రాలు అరు, ఏడవది సహస్రార స్థితి. అవి 1.మూలాధార, 2.స్వాధిష్టాన, 3.మణిపూరక, 4.అనాహత, 5.విశుద్ధ, 6. ఆజ్ఞ, 7.సహస్రార స్థితి.

**"మూలాధారం"**

ముఖ్యంగా మొదటిది మూలాధారం. "మూలాధార" అంటే మూలం +ఆధారం. ఇక్కడ శరీరానికి ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వబడుతుంది. శరీరంతోపాటు వచ్చిన కుటుంబ సభ్యులు, తల్లి, తండ్రి, కొడుకు, కూతురు, సంసారం తోటే ఎక్కువ ఆసక్తి కనబరుస్తారు. ఈ మూలాధార చక్ర స్థితిలో ఉన్నవాళ్లు బాగా సంపాదించి, బాగా ఎంజాయ్ చేయడానికి ప్రాముఖ్యం ఇస్తారు.

ఈ మూలాధార చక్ర స్థితిలో ఉన్నవాళ్లు పూజలు, ప్రార్థనలు చేస్తారు. వీరిని తమోగుణంలో ఉన్న వారిగా మనం చెప్పుకోవచ్చు. ఈ తమోగుణంలో సుమారు 100 నుంచి 150 జన్మల దాకా తీసుకుంటారు. అంటే 100 నుంచి 150 జన్మలు ఎత్తితే కానీ తర్వాత చక్రస్థితికి వాళ్లు చేరుకోలేరు.

అందుచేత గుర్తుపెట్టుకోండి ఊరికే చక్ర ధ్యానంలో కూర్చుంటే 150 జన్మలలో వచ్చే మార్పు గంటలోనే వస్తుందా? ఎలా వస్తుంది? అసంభవం. వాళ్ళు చెప్పడానికి అర్థం లేదు, వీడు మార్పు వచ్చేసింది అని అనుకుంటాడు, తప్ప ప్రవర్తన చూస్తే మామూలుగానే ఉంటుంది, ఏ మాత్రం మార్పు రాదు.

## "స్వాధిష్టాన"

అలాగే స్వాధిష్టాన చక్రం గురించి పత్రిగారు ఏం చెప్పారంటే? స్వ + అధిష్టాన; మనసుతో సంబంధం, ఇది మనో స్థితి. స్వ అంటే నేను అన్నది అధిష్టించి ఉంటుంది అన్నారు. ఈ చక్ర స్థితిలో వున్నవారు అన్నిటికీ నేను, నేను అనే ప్రస్తావన ఎక్కువగా కనిపిస్తుంది. ఇక్కడ నేను హిందువు, నేను క్రిస్టియన్, నేను ముస్లింని, నేను మంత్రిని, నేను ఎమ్మెల్యేని, నేను ప్రెసిడెంట్ ని, నేను వ్యాపారవేత్తని, నేను డాక్టర్ ని, నేను యాక్టర్ ని, వాడు శత్రువు, వీడు కాపు, వాడు కమ్మ, వీడు రెడ్డి. అలా నేను, నేను అనేటువంటిభావాలతో ఉంటారు.

వీళ్లకు ఎంతసేపు గొప్పవాడు కావాలనే తపన ఉంటుంది. ఈ స్థితిలో వీళ్లు పూజలతో పాటు, స్తోత్రాలు కూడా చదువుతూ ఉంటారు, కర్మలు కూడా చేస్తూ ఉంటారు. కొన్ని పాపకర్మలు, కొన్ని పుణ్యకర్మలు చేస్తూ వుంటారు. ఇలాంటి లక్షణాలు ఉంటే? ఈ చక్ర స్థితిలో ఉన్నాడు అని అర్థం. వీరు రజోగుణంలో వుంటారు. ఈ స్వాధిష్టాన చక్రస్థితిలోంచి తరువాత చక్రస్థితికి చేరుకోవాలంటే ఇంకొక 100 నుంచి 150 జన్మలు పడుతుంది. అంతేగాని ఊరికే చక్ర ధ్యానం చేసినంత మాత్రాన ఒక్కసారిగా మారిపోరు.

## "మణిపూరక"

తరువాత మణిపూరక చక్రం. అంటే మణి + పూరక. పత్రిగారు ఏం చెప్పారంటే? లోపల ఖాళీ, కానీ పైన మెరుస్తుంది అన్నారు. ఇది బుద్ధితో సంబంధం అంటే బుద్ధి స్థితి అంటారు. వీళ్లు పండితులు, ప్రొఫెసర్లు, పి.హెచ్.డి. లు, సంగీత కళాకారులు, సైంటిస్టులు ఇలాంటి వారు. వీళ్ళందరూ మణిపూరక స్థితిలో ఉన్నవాళ్లు అంటే సుమారు 250 నుంచి 300 జన్మలు ఉన్న వాళ్ళు. లేకపోతే ఈ స్థాయికి రారు. వీరు సాత్వికగుణంలో వుంటారు. బుద్ధి వికసించడం వల్ల పాండిత్యం ఉంటుంది, ఉపన్యాసాలు చెబుతూ ఉంటారు, కథలు, కవితలు రాస్తారు, పి.హెచ్.డి. లు అవుతారు. వీళ్లు మంచి కర్మలు చేస్తారు,

సేవలు చేస్తారు. వీరు పూజలు, స్తోత్రాలు దాటి జపాల్లోకి వస్తారు. జపాలు కూడా చేస్తూ ఉంటారు. ఇలాంటి స్థితిలో ఉన్నవాళ్లు పుణ్య కర్మలే చేస్తుంటారు.

ఈ మణిపూరక చక్రస్థితిలో సుమారు 50 నుంచి 100 జన్మల దాకా తీసుకుంటారు.

చనిపోయిన తర్వాత ఈ మూలాధార, స్వాధిష్టాన చక్రస్థితిలో వున్న వాళ్ళు భువర్ లోకానికి చేరుకుంటారు. అక్కడి నుంచి జనాలోకం వెళ్లి మళ్లీ జన్మ తీసుకుంటారు. కానీ ఎవరైతే మణిపూరక చక్ర స్థితిలో ఉంటారో! వాళ్లు సువర్లోకం చేరుకొని, జనాలోకం వెళ్లి భూమిమీదకు తిరిగివస్తారు.

అంటే ఈ మూలాధార, స్వాధిష్టాన, మణిపూరక చక్రాల్లో ఉన్నవాళ్లంతా కూడా జనాలోకం వరకే చేరుకోగలరు కానీ అంతకు మించి వెళ్ళలేరు, అంటే జనాలోకం దాటలేరు. కానీ దీనికి మించిన చక్రస్థితిలో ఉన్నవాళ్లు జనాలోకం దాటి వున్న ఉన్నత లోకాలు చేరుకోగలుగుతారు.

## "అనాహత"

తరువాతది అనాహత చక్రం. అనాహత అంటే సైలెంట్ గా ఉంటూ సాధనలు చేసుకుంటారు. వీరికి ఇంకోకళ్ళ గొడవ వుండదు. వీళ్ళు విశుద్ధ చక్ర స్థాయికి కూడా వస్తారు.

## "విశుద్ధ"

విశుద్ధ అంటే విశేషంగా శుద్ధమైన వారు, అంటే ధ్యానం బాగా చేసి మంచి, చెడు కర్మల్ని ప్రక్షాళన చేసుకుంటారు, అంటే శుద్ధి చేసుకుంటారు. అంటే అన్ని కర్మలు శుద్ధమైనట్టే. వీళ్లు నిస్వార్ధంగా సేవలు చేస్తారు. ఒకరకంగా చెప్పాలంటే వీరు పరి సాత్విక స్థితిలో ఉన్నవారు.

సాత్వీకంలో కూడా మూడు స్టేజీలు వున్నాయి. 1. సాత్వికము, 2.పరి సాత్వికము, 3. మహా పరిసాత్వికము.

మహా పరిసాత్వికాన్నే శుద్ధసాత్వికం అని పత్రిగారు చెప్తూ ఉంటారు. మరి అలా నిస్వార్ధంగా జీవిస్తూ, గొప్ప సేవలు చేస్తూ, చనిపోయిన తరువాత

జనాలోకం దాటి మహాలోకానికి చేరుకుంటారు. అంటే విశుద్ధ చక్రస్థాయికి వచ్చినవాళ్లు మహాలోకం చేరుకుంటారు.

## "ఆజ్ఞా"

తరువాత ఆజ్ఞా చక్రం. ఈ ఆజ్ఞాచక్ర స్థితి అంటే ధ్యానంలో పరాకాష్టకు చేరుకున్న వాళ్ళు. కర్మలన్నీ పూర్తిగా శుద్ధమవుతాయి, వీళ్లకు ఎన్నో అనుభవాలు వస్తాయి, అతీంద్రియ శక్తులు పొందుతూ ఉంటారు, త్రికాల జ్ఞానులు అవుతారు, త్రిలోక సంచారులు అవుతారు. ధ్యానం ద్వారా దివ్య దృష్టి సంపాదించుకుంటారు. థర్డ్ ఐ అంటే దివ్యచక్షువు అంటే మూడవ కన్ను ఇక్కడ యాక్టివేట్ అవుతుందని గుర్తుపెట్టుకోండి. ఆజ్ఞా చక్ర స్థాయికి చేరుకున్న వాళ్లకి దివ్య దృష్టి కలుగుతుంది. అంటే థర్డ్ ఐ కలుగుతుంది. దాంతో కంటికి కనిపించనివి కూడా చూడగలుగుతారు. సామాన్యులు తెలుసుకోలేనివి ఎన్నో తెలుసుకుంటారు, ఎన్నో వింటూ ఉంటారు.

ఇన్ని శక్తులు ఉన్నా, సిద్ధులు ఉన్నా వీరికి సత్యం అనుభవంలోకి రాదు. ఒక రకంగా చెప్పుకోవాలంటే వీళ్ళు మహాపరి సాత్విక గుణంలో ఉన్నవారు అని చెప్పుకోవచ్చు, అంటే శుద్ధసాత్విక గుణంలో ఉన్నవారని చెప్పుకోవచ్చు. అజ్ఞా చక్రస్థితి అంటే వీరు ధ్యానం చేయడం వల్ల అంటే తపస్సు చేయడం వల్ల తపోలోకం అంటే బ్రహ్మలోకం చేరుకుంటారు.

## "సహస్రారం"

దీని తర్వాత సహస్రార స్థితి. వీరు ఒక రకంగా కీటకం భ్రమరంగా మారినట్టే, అంటే మానవుడు మాధవుడిగా మారినట్టే. వీరు ఆధ్యాత్మిక సేవలు చేస్తారు. మనం పత్రిగారిని ఉదాహరణగా తీసుకోవచ్చు. వీరు ఆత్మ కర్మలు చేస్తారు, ఆత్మ సేవలు చేస్తారు, ఆత్మకే ప్రాముఖ్యం ఇస్తారు. ఈ సహస్రారంలో వున్నవారు ఆత్మ తప్ప ఇంకో ప్రస్తావన, గోల ఉండదు. పత్రిగారిని చూస్తే ఇది మీకు అర్థమవుతుంది. అందరికీ ధ్యానాన్ని బోధిస్తారు. జ్ఞానాన్ని

అందిస్తారు.  వీళ్ళకి అదేపని. ఈ చక్రస్థితిలో ఉన్నవాళ్లు మెల్లి, మెల్లిగా పూర్ణత్మలు అవుతారు.  వీరిని సహా సృష్టికర్తలు అని కూడా అంటారు. అంటే ఈ సహస్రార స్థితిలో వున్నవారు ధ్యానం ద్వారా సత్యం అనుభవంలోకి తెచ్చుకుంటారు కాబట్టి వీరు సత్యలోకం చేరుకుంటారు.

అందుచేత తెలుసుకోండి మీరు ఎంత ఎక్కువ ఆత్మ అన్నట్టుగా జీవిస్తూ వుంటారో! మీరు అంత ఎదుగుతున్నట్టు లెక్క, మీ జ్ఞానం అంత పెరుగుతున్నట్టు లెక్క. అందుచేత ముందు మీరు అది చూసుకోండి.

పత్రిగారు ఏమి చెబుతారంటే? మీరు ఆత్మ అన్నట్టుగా 50% దేహం అన్నట్టుగా 50% జీవించండి అంటారు. అలా మెల్లి, మెల్లిగా నేను ఆత్మ అని 60% దేహం అని 40%కి పెంచుకోండి, అలా మీ సాధన పెరిగితే నేను ఆత్మ అన్నట్టుగా 70% దేహమన్నట్టుగా 30% జీవిస్తారు. చివరకు నేను ఆత్మ అన్నట్టుగా 80% .... 90%... ఆఖరికి 100% ఆత్మ అన్నట్టుగా పత్రిగారిలా జీవిస్తే మీరు సహస్రార స్థితిలో ఉన్నట్టే లెక్క.

అందుచేత గుర్తుపెట్టుకోండి, చక్రము అంటే బ్రమణం అని తెలుసుకోవాలి.  మానవుడు కొన్ని, కొన్ని జన్మలు ప్రతి చక్రస్థితిలో జీవిస్తూ ఉంటాడు, మరణిస్తూ ఉంటాడు, మరల జన్మిస్తూ ఉంటాడు. అలా చక్రంలా తిరుగుతూ పునరపి జననం, పునరపి మరణం అన్నట్టుగా సాగుతుంది జీవితం. చివరకు చక్రాతీత స్థితి అంటే సహస్రార స్థితి చేరుకుంటాడు. అంటే సత్యలోకం చేరుకుంటాడు, మరల భూమిమీదకు రాడు. అంటే వారికి ఇక జన్మలు వుండవని తెలుసుకోవాలి.

అందుచేత ఆజ్ఞా చక్రం దాకా వచ్చినా కూడా మళ్లీ భూమి మీద జన్మ తీసుకోవలసిందే! అంటే చక్రాల్లో ఉన్నవాళ్లు అలా భ్రమణంలోనే వుంటారు. అందుచేత గుర్తుపెట్టుకోండి ఊరికే కాసేపు ధ్యానం చేస్తే మీ చక్రం ఉత్తేజితం అయిపోదు. దానికి ఎన్నో జన్మలు పడుతుంది. అందుచేత మీ ఎదుగుదల మీ ప్రవర్తనను బట్టి చూసుకోండి . అంతేకానీ నెత్తి మీద ఏదో గురగురలాడితే

చక్రం ఆక్టివేట్ అయిపోయినట్టు కాదు. ఏది ఏమైనా మన స్థాయి మనం చేసే పనుల్ని బట్టి, చేసే సేవల్ని బట్టి ఉంటుంది.

అందుకే పత్రిగారు ఆత్మ సేవలు చేయమంటారు. ఎందుచేతనంటే? కంటికి కనబడేది ఇస్తే మీరు విశుద్ద చక్రస్థాయికి చేరుకున్న వారు అని తెలుసుకోండి. డబ్బు దానం, అన్నదానం, వస్త్రదానం లాంటివి విశేషంగా చేస్తున్నావు అంటే నువ్వు విశుద్ధ చక్ర స్థాయికి చేరుకున్నట్టు, అంటే మహాలోకం వెళ్ళగలుగుతారు.

కానీ కంటికి కనబడనిది అంటే ఆత్మజ్ఞానం ఇస్తే ఆజ్ఞా చక్ర స్థాయికి చేరుకున్న వారన్నమాట. వారు తపోలోకం చేరుకుంటారు.

అలా మెల్లిగా సత్యాన్ని అంటే ఆత్మను అనుభవంలోకి తెచ్చుకుంటే అంటే నేను ఆత్మ అన్నట్టుగా జీవిస్తే సహస్రార స్థితికి చేరుకున్న వాళ్ళక్రింద లెక్క. వారు సత్యలోకం చేరుకుంటారు. వీరు ఏ పని చేసినా ఆత్మపరంగానే వుంటుంది. ఆత్మకు లాభం కలిగించే విధంగా వుంటుంది.

అందుచేత ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికంగా ఎదగాలి, దానికి భీమవరం క్లాసులకి రావాలి, ఆత్మజ్ఞానులు కావాలి.

అందుచేత తెలుసుకోండి మొట్టమొదట మూడు చక్రాల వరకు అంటే మూలాధార, స్వాధిష్టాన, మణిపూరక చక్రాల్లో వున్నవారు జనాలోకం కిందే ఉంటారు. కానీ విశుద్ధ చక్రస్థితికి చేరుకున్న వాళ్ళు మహాలోకం చేరుకుంటారు. ఆజ్ఞాచక్రస్థితికి చేరుకున్న వాళ్ళు తపోలోకం చేరుకుంటారు. సహస్రార స్థితికి చేరుకున్న వాళ్ళు సత్యలోకం చేరుకుంటారని తెలుసుకోవాలి.

# నేను ఎవరు?

మరణించటం అంటే దేహాన్ని వదిలిపెట్టడం. ఎంత విచిత్రం అంటే అప్పటిదాకా నేను అని భావించిన దేహాన్ని వదిలి పెట్టడం. ఆ దేహమే నేను, అదే శాశ్వతము అని దేహానికి ఎంత ప్రాముఖ్యం ఇచ్చినా, చివరకు ఆ దేహాన్ని వదిలి పెట్టాల్సిందే. ఆ దేహం నేను అనుకుంటూ ఆ దేహం కోసం ఎంతో కష్టపడతారు, ఎన్నో సంపాదిస్తారు, ఎన్నో సమకూర్చుకుంటారు. అంతేకాదు అవన్నీ సంపాదించటానికి ఎన్నో తప్పులు చేస్తారు, పాపాలు చేస్తారు, చెయ్యకూడని పనులు చేస్తారు. మరి ఇన్ని పాపాలు ఎందుకు మూట కట్టుకున్నారు? అంటే దేహం కోసమే కదా?

ఇన్ని పాపాలు ఆ దేహం కోసం మూటగట్టుకొని, చివరికి ఆ దేహాన్ని వదిలేస్తున్నారు. చివరకు దేహం కాలి బూడిదైపోతుంది. కానీ దేహం కోసం చేసిన పాపాలు మాత్రం కూడా వస్తాయి. ఎంత విచిత్రమో చూడండి! దేహన్ని సుఖపెట్టడం కోసం, అందంగా అలంకరించటం కోసం, గొప్పగా ప్రదర్శించటం కోసం ఎంత కష్ట పడతారు. అంతేకాదు నేను ఎంత అందంగా ఉన్నానో అంటారు. అదే తాను అన్నట్టు నేను అంటారు. మగవారైతే సూటు బూటు వేసుకుంటారు, ఆడవాళ్ళు పట్టుచీరలు కట్టుకుని డెకరేషన్ చేసుకునేటప్పుడు అద్దం ముందు నుంచి బయటికి రారే! షో చేయాలిగా, అద్దం ముందు ఎన్ని రకాలుగా డెకరేషన్ చేస్తారో! పైనుంచి కింద వరకూ మ్యాచింగ్‌లు వుండాలి. గోళ్ళ రంగుతో సహా.... మళ్లా ఎక్కడా తేడా రాకూడదు, పెదాలకి లిప్ స్టిక్ తో సహా...

ఏం మామూలుగా ఉంటే సరిపోదా? ఐబ్రోస్, ఇలా ఒక్కొక్కటి, గంట గంటన్నర అద్దం దగ్గర నుంచి కదలరు. ఏమైనా లోపం ఉంటే మళ్లా విగ్గులు పెడతారు, లేకపోతే రంగులు వేస్తారు. దానికి ఎంత షో చేస్తారో! దేనికి అంటే ఈ దేహానికి. ఎందుకు అంటే! నేను అనే భావంతో. చివరికి దేహం ఉంటుందా?

అంటే ఉండదు. ఎంత విచిత్రం! దానికో పేరు పెట్టుకొని మురిసిపోతారు. ఎవరైనా ఆ పేరుతో పొగిడితే ఉబ్బి పోతారు. విమర్శిస్తే చాలా బాధ పడి పోతారు. తిడితే స్థిమితం ఉండదు, తిడితే తిట్టుకున్నారు లే అని వదిలేస్తారా? తిరిగి నాలుగు తిడితే కాని మనశ్శాంతి ఉండదు.

ఆ దేహం చూసుకుంటూ వాడు వేరు, నేను వేరు అని భావిస్తూ, వాళ్లని ద్వేషించటం, అసూయ పడటం, వాళ్లతో శత్రుత్వం పెంచుకోవటం, కక్ష సాధింపులు, ఇవన్నీ ఎందుకు జరుగుతున్నాయి? ఈ దేహాన్ని చూసుకునే. మరి నీతో అంటే ఆత్మతో ఆ దేహం ఉంటుందా? అంటే ఉండదు. చివరకు వదిలేస్తారు. ఉన్నంత కాలము దేహం శాశ్వతం అన్న భావంతోనే ఉంటారు. ఆలోచించండి శాశ్వతంగా వుండని దేహం కోసం ఇంత ఆరాటం దేనికి?

అందుకే ధర్మరాజును యక్షుడు అన్నిటికంటా విచిత్రమైనది ఏది? అని ప్రశ్నించినప్పుడు ధర్మరాజు చెప్పాడు... తమ పై వారు ఎంతోమంది పోవడం అందరూ చూస్తున్నారు, కాని తాను మటుకు శాశ్వతంగా వుంటాను అనుకుంటూ ఆ భ్రమలో బ్రతుకుతూ ఉంటారు. ఇదే నాకు ఆశ్చర్యం కలిగించే విషయం అంటాడు. మరి ఎంతమంది పోతున్నా సరే, తానేదో శాశ్వతం అని అనుకోవడం ఆశ్చర్యం కాక మరేమిటి?

మనంకూడా రోజూ వింటున్నాం, టీవీల్లో, పేపర్ లో చూస్తున్నాం, వీడు పోయాడు, వాడు పోయాడు అంటూ, కానీ మనం ఏదో శాశ్వతం అనుకుంటాం. మీరు గమనించండి ముసలోళ్లయితేనే పోతారు అనుకుంటారు. కాని వయసులో ఉన్న వాళ్ళు, ఇంకా చిన్న వాళ్ళు కూడా పోతున్నారు. అందుచేత ఎవరు ఎప్పుడు పోతారో ఎవరికీ తెలియదు. ఇది ప్రతి ఒక్కళ్ళు గుర్తుంచుకోవాలి.

వదిలేసే దేహం కోసం ప్రతి ఒక్కరికి ఎంత ఆరాటమో ఆలోచించండి? మరి ఇప్పుడు మనం ఏం చేయాలి?

ఏం చేయాలి అంటే? రమణమహర్షి చెప్పినట్టు, ఎవరైనా సరే మొదట

మనము ఎవరో తెలుసుకోవాలి. ఇది తెలుసుకోకపోతే మీ లైఫే వేస్ట్. మీరు ఏం చేసినా వేస్ట్, ఏం సాధించినా వేస్ట్, ఎంత సంపాదించినా వేస్ట్. ఎన్ని గొప్ప కార్యాలు చేసినా వేస్ట్, ఎన్ని ఘనకార్యాలు సాధించినా వేస్ట్.

అందుచేత మొదట నువ్వు ఎవరో తెలుసుకోవాలి. ఇదే పత్రి గారు కూడా చెప్తున్నారు. ఇది అర్థం అవ్వటం కోసమే పత్రి గారు "మరణించక ముందే మరణించాలి." అన్నారు.

ఎవడైనా మరణిస్తాడు. కాని దానికంటే ముందే మరణించాలి. అంటే మరణించిన తర్వాత ఏం జరుగుతుందో? మరణించక ముందే తెలుసుకోవాలని పత్రీజీ చెప్పడం జరిగింది. చూడండి ప్రతి ఒక్కరికి ఈ దేహాన్ని వదిలేస్తామని తెలుసు, అంటే చనిపోతామని తెలుసు. అప్పుడు ఈ దేహాన్ని తగలబెడతారు లేదా కప్పెడతారు. కాని దేహం తగలబెట్టినా, కప్పెట్టినా, మీరు అంటే "ఆత్మ" వుంటుందన్న సంగతి తెలుసుకోవాలి.

ఈ విషయం ఎంత అవగాహన ఉంటే మీరు జీవితంలో అంత లాభం పొందుతారు. అందుకే చనిపోయిన తర్వాత ఏం జరుగుతుందో! నేను చెప్పడం జరిగింది.

ఎందుచేతనంటే ఈ దేహం అన్నది మనకు ఆ పరమాత్మ అంటే ఆ సృష్టికర్త, ఇచ్చినటువంటి ఒక ఉపకరణం మాత్రమే. దీన్ని ఉపయోగించుకోవటానికే ఇవ్వబడింది. ఈ దేహం నేను అని భావించటానికి కాదు, దీన్ని ఉపయోగించుకోవటానికి. ఒక రమణ మహర్షిలా, ఒక వివేకానందుడిలా, ఒక వేమనలా, ఒక బుద్ధునిలా, దీన్ని ఉపయోగించుకోవాలి. అలా ఉపయోగించుకోవటానికే ఇవ్వబడిందని మొదట తెలుసుకోవాలి. అంతేకానీ ఈ దేహం నేను అని అనుకుంటే! నువ్వు పప్పులో కాలేసినట్టే.

అందుకే పెద్దలు ఈ ఉపమానాన్ని చెబుతారు. **"గాదిలో వుంచిన ధాన్యం ఉపయోగించకపోతే పనికి రాకుండా పోతాయి. అలాగే మనకు ఇవ్వబడిన శరీరాన్ని ధ్యానానికి, జ్ఞానాన్ని సంపాదించడానికి ఉపయోగించకపోతే**

**ముసలిదై పనికి రాకుండా పోతుంది"** అని అన్నారు.

ఇంకా ఏమన్నారంటే?

**"భౌతిక శరీరాన్ని పనికి రాని పరికరంగా తయారు చేయకూడదు. అంటే ఆ శరీరాన్ని జీవితకాలం ఉపయోగించుకున్నా పరలోకాలలో ఆత్మకు ఏ మాత్రం ఉపయోగపడకపోతే, ఆ భౌతిక శరీరం పనికి రాని పరికరమే"** అన్నారు.

మాణిక్యేశ్వరి మాత ఏమన్నారంటే?

**"మీ భౌతిక శరీరాన్ని మీకు ఇవ్వబడిన బహుమతిగా భావించండి.** దానిని పనికి రాని పనులకు ఉపయోగించకండి, మీకు అంటే ఆత్మకు లాభం కలిగించే పనులు చేయించండి అన్నారు.

అంతేకాదు మహర్షులు ఏమి చెప్పారంటే? **"ఆత్మను నిర్లక్ష్యం చేసిన వారు ఆత్మ హంతకులు అవుతారు"** అన్నారు.

అందుచేత ఈ ఉపకరణాన్ని మనం జాగ్రత్తగా ఉపయోగించు కోవాలంటే? దీనికి కొన్ని అవసరాలు ఉంటాయి. అందుచేత దేహ అవసరాలు తీర్చే ప్రయత్నం చేయాలి. అంటే వేళకి ఇంత తిండి, దానికి కావలసిన బట్ట, దానికి కావలసినటువంటి ఇల్లు సమకూర్చుకోవాలి. అంతేకాదు వాటితో పాటు ఒక తోడు అంటే పురుషుడికి స్త్రీ, స్త్రీకి పురుషుడు వుండాలి. వాటిని జాగ్రత్తగా చూసుకుంటూ, పోషించుకుంటూ నీ అంటే ఆత్మ ఉన్నతికి పాటుపడాలి. అంతే తప్ప దేహమే నేను, నేను శాశ్వతంగా ఉండిపోతాను అనే భ్రమకి లోనుకాకూడదు.

అందుకే పత్రిగారు పదే పదే గుర్తు చేస్తుంటారు, కారణం అది చాలా ముఖ్యం కాబట్టి. అందుచేత మనము ఈ దేహాన్ని ఎందుకు తీసుకున్నాము? ఎందుకు భూమిమీదకు వచ్చాము? అన్నది తెలుసుకోవాలి. మనము ఈ విషయాలు తెలుసుకుంటూ, ఈ జ్ఞానాన్ని సంపాదించుకుంటే అర్థమవుతుంది. కొత్త వాళ్ళకి తెలియదు. అందుచేత ఆత్మ నేనే అన్నది అర్థం చేసుకోండి.

అలాగే శాస్త్రాలు ఏమి చెప్పాయో వాటిని అనుసరించాలి. అదే కదా పత్రి గారు చెప్తున్నారు, వశిష్ఠుల వారు చెప్తున్నారు, భగవద్గీతలో చెప్పబడింది. ఎంతసేపు ఈ సృష్టి అన్నది పరమాత్మది అన్న విషయం మనం తెలుసుకోవాలి. చనిపోయిన తర్వాత అంటే దేహం వదిలిన తర్వాత ఆత్మకు ఏమవుతుందో తెలుసుకోవాలి.

నేను ఎప్పుడూ మూడు పాయింట్లు చెప్తూ ఉంటాను. మనము ఎక్కడ ఉన్నాము? అంటే ఈ సృష్టిలో ఉన్నాము. అంతేకాని ఈ ఊళ్లోనో, ఈ జిల్లాలోనో, ఈ రాష్ట్రంలోనో, ఈ దేశంలోనో లేకపోతే ఈ భూమి మీదో కాదు, ఈ సృష్టిలో ఉన్నాము అన్న సంగతి తెలుసుకోవాలి.

ఇంకొకటి కూడా గుర్తు పెట్టుకోవాలి. ఈ సృష్టిని సృష్టి చేసిన సృష్టికర్త ఒకడు ఉన్నాడు. ఇది కూడా మనం మర్చిపోకూడదు.

మూడో పాయింట్ ఏమిటంటే? ఈ సృష్టి సాఫీగా నడపబడటానికి ఆ సృష్టికర్త కొన్ని నియమాలు అంటే ధర్మాలు, సిద్ధాంతాలు ఏర్పాటు చేశాడు. దానికనుగుణంగా మనం జీవించాలి అన్నది కూడా తెలుసుకోవాలి. ఈ మూడు మనం ఎప్పుడూ మర్చిపోకూడదు.

ఈ దేహం మనకి ఇవ్వబడిన ఒక ఉపకరణం మాత్రమే. కారణం మనం ఆత్మలం, మనం రూపం లేకుండా మొదట తల్లి గర్భం లోకి ప్రవేశించాం. నవమాసాలు పూర్తయిన తర్వాత రూపంతో భూమి మీదకు వస్తున్నాము. ఆ రూపంతో ఎన్నో పనులు చేస్తున్నాము. అంటే వింటున్నాం, మాట్లాడు తున్నాం, పనులు చేస్తున్నాం, నేర్చుకుంటున్నాం, అనుభవాలు పొందుతున్నాం, ఎన్నో చేస్తున్నాం. చివరికి ఏం చేస్తున్నామంటే? ఆత్మ అయిన మనం ధరించినటువంటి ఈ రూపాన్ని అంటే శరీరాన్ని ఇక్కడే వదిలేసి వెళ్ళిపోతున్నాం.

అందుచేత ఈ దేహం నేను కాదు, నాకు పరమాత్మ ఇచ్చినటువంటి ఉపకరణం మాత్రమే అని నువ్వు తెలుసుకుంటే నీకు నీ జీవితంలో ఎన్నో సమస్యలు పరిష్కారమవుతాయి.

అందుకే రమణ మహర్షి అదే తెలుసుకోమంటారు, పత్రీజీ ఎంతసేపు అదే చెప్తారు. **"నీ రూపం రాకముందు నువ్వు వున్నావు, ఈ రూపంలో నువ్వు ఉన్నావు, రూపం వదిలేశాక నువ్వు ఉంటావు".**

అందుచేత గుర్తుపెట్టుకోండి. ఎక్కడైనా సరే నేను లేకపోతే అసలు రూపమే ఉండదు. ఆలోచించండి రూపం అంటే దేహం ఎలా వచ్చింది? నిన్ను బట్టి అంటే ఆత్మను బట్టి వచ్చింది. నువ్వే లేకపోతే రూపం ఎక్కడ ఉంది? అందుచేత ఈ రూపం అంటే దేహం ఆ సృష్టికర్త ఇచ్చినటువంటి అద్భుత వరం. ఎంత అద్భుతమైన దేహం ఇవ్వబడిందో చూడండి. దీని నిర్మాణము, చేయగలిగిన పనులు, ఇవన్నీ చూస్తే నిజంగా ఈ దేహం ఎంతో అద్భుతమైనది. దీనితో ఎంతోమంది ఎన్నో అద్భుతాలు చేస్తున్నారు. 700 కోట్ల జనాభా ప్రపంచంలో ఉంటే? ఒక్కొక్కరు ఒక్కొక్క నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఎన్నో కనిపెడుతున్నారు, ఎన్నో తయారు చేస్తున్నారు, ఎన్నో కనుక్కుంటున్నారు, ఎన్నో రీసెర్చులు చేస్తున్నారు.

ఒక్కొక్కళ్ళు చేసే అద్భుతాలు చూస్తే ఆశ్చర్యమేస్తుంది. ఇన్ని అద్భుతాలు చేసేటటువంటి ఈ రూపాన్ని ఆ పరమాత్మ ఇచ్చాడు. ఆ పరమాత్మ తయారు చేశాడు. ఆలోచిస్తే ఈ రూపంతో ఎంత అనుభవిస్తున్నావు? ఎంత ఆనందిస్తున్నావు? ప్రతి పూట ఎన్ని రకాల రుచులను, ఎన్ని రకాల సువాసనలను గ్రోలుతున్నావు, ఎన్ని సుందర దృశ్యాలు చూస్తున్నావు. మరి నిజంగా ఇది దేవుడిచ్చినటువంటి అద్భుతమైన వరమే కదా? అందుచేత ఈ దేహానికి ఏమి కావాలో అన్నీ ఆయన సమకూర్చాడు. ఈ దేహం లోపల ఎన్నో అమర్చబడ్డాయి? ఈ తలలో ఎన్ని వు న్నాయి? ఈ శరీరంలో ఎన్ని ఉన్నాయి? ఆలోచించండి ఇన్ని అద్భుతాలు చేయగలిగే ఈ దేహాన్ని తయారు చేసిన ఆ పరమాత్మ ఎంత గొప్పవాడో మనం వూహించగలమా?

అందుచేత దేహం అన్నది మానవునకు ఇవ్వబడిన ఒక అద్భుతమైన వరం. ఆయన ఎలా తయారు చేశాడో! ఆయన మేధస్సు ఎంత గొప్పదో! ఆలోచించండి! ఇంతలా తయారుచేసిన, ఇంత అద్భుతమైన దేహం, సమయం అయిపోతే మళ్లి ఆయనే నాశనం చేస్తున్నాడు. ఎంత విచిత్రమో చూడండి. అద్భుతమైన శరీరం తల్లిగర్భంలో తయారుచేయబడింది. ఈ శరీరం భూమి మీదకు వచ్చాక ఎన్నో పనులు చేశాక, ఎన్నో సాధించాక, సమయం అయిపోగానే, మళ్ళా నిష్క్రమిస్తుంది.

అందుచేత ఈ దేహంలో మనం ఉండగానే, దేహాన్ని జాగ్రత్తగా

చూసుకుంటూ, ఈ దేహంతో మనం చేయవలసినవి చెయ్యాలి, మనం సాధించవలసినవి సాధించాలి. మనం ఇష్టం వచ్చినట్టు చేయటానికి మనకు అధికారం లేదు. గుర్తుపెట్టుకోండి, నా ఇష్టం అంటే కుదరదు. అంతే కాదు ఏదో నేను అన్నీ చేసేస్తున్నానని అనుకుంటున్నావు. నేను ఆ పని చేశాను, ఇది చూశాను, నేను ఇది విన్నాను, నేను ఇది మాట్లాడాను, నేను ఇది కనిపెట్టాను అని అంటావు కాని అన్నీ చేయగలగడానికి కారణం శరీరంలో వున్న ఆత్మ. ఆత్మ లేకపోతే ఏమీ చేయలేవు కదా?

అసలు ఈ దేహంలో ఎన్ని భాగాలున్నాయో తెలుసా? బయటకు కనిపించే వాటికంటే లోపల కనిపించనివి ఎన్నో వున్నాయి. చూడండి జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలు, శరీరం ఇవన్నీ బయటకు కనిపిస్తాయి. అవి కాకుండా లోపల ఎన్నో క్రియలు జరుగుతున్నాయి. శ్వాసక్రియ, జీర్ణక్రియ, విసర్జన క్రియ, రక్త ప్రసరణ క్రియ, ఇలా 200 క్రియలు జరుగుతున్నాయి. లోపల ఇంకా గుండె, లివరు, ప్రాంక్రియాసు, కిడ్నీలు, లాంటివి ఎన్నో భాగాలు వున్నాయి. ఇవన్ని అత్మవల్లే పనిచేస్తున్నాయి.

ఇక్కడ నువ్వు అనేది ఏమీ లేదు, ఆత్మ ఉంటేనే అన్ని పనిచేస్తాయి. ఆత్మ లేకపోతే ఏవి పనిచేయవు. ఇది అర్థం చేసుకోవాలి. అందుచేత ఈ దేహం అన్నది ఆత్మ అయిన నీకు ఒక ఉపకరణం మాత్రమే!

అందుచేత ముందు నేను ఎవరో తెలుసుకుంటే? దేహం ఎవరో నీకు అర్థమవుతుంది. అందుచేత ప్రతి ఒక్కరు ముందు నేను ఎవరు? అన్న ప్రశ్న వేసుకోవాలి. ఆ ప్రశ్న వేసుకోకుండా ఊరికే జీవిస్తే ఏమి ప్రయోజనం లేదు. అందుచేత మరి నేను ఎవరు? అంటే నేను ఆత్మ అన్నది మనకి తెలుస్తుంది. ఎలా తెలుస్తుంది? అంటే భగవద్గీతను బట్టి కూడా తెలుస్తుంది.

**శ్లో॥ జాతస్య హి ధ్రువో మృత్యు ర్ధ్రువం జన్మ మృతస్య చ।**
**తస్మా దపరిహార్యేర్థే న త్వం శోచితుమర్హసి ॥ (భ.గీ. 2-27)**

తా: ఏ విధంగా చూసినా జన్మించిన వానికి చావు తప్పదు. చనిపోయిన వాడు జన్మించక తప్పదు. అనివార్యమగు ఈ విషయం గూర్చి శోకించ తగదు. అంటే పుట్టిన వాడు చనిపోవలసిందే. చనిపోయినవాడు పుట్ట వలసిందే.

అందుచేత శ్రీకృష్ణ లవారు స్పష్టంగా చెప్పారు. చనిపోయిన వాడు

మరలా జన్మించటం తప్పదన్నారు. మరి ఇక్కడ చూస్తే శరీరం కాలి బూడిదైపోయింది. బూడిదైపోతే ఇంక లేనట్టేగా? బూడిద అయిన శరీరం నువ్వు అవుతే మరల ఎలా వస్తావు? అందుచేత వుండేది ఆత్మ కాబట్టి నువ్వు ఆత్మ అని అర్థం అవుతుంది.

ఆత్మ నువ్వు కాబట్టి, శరీరాన్ని కాల్చేసినా, మళ్లా నువ్వు కొత్త శరీరం తీసుకుంటున్నావు. అంటే ఈ శ్లోకాన్ని బట్టి నేను ఆత్మను అని అర్థమవుతుంది.

అలాగే రెండవ అధ్యాయంలో 22 వ శ్లోకం

**శ్లో॥ వాసాంసి జీర్ణాని యథా విహాయ నవాని గృహ్ణాతి నరోపరాణి।**
**తథా శరీరాణి విహాయ జీర్ణా న్యన్యాని సంయాతి నవాని దేహీ॥**

**(భ. గీ. 2-22)**

తా: చినిగిపోయిన పాత బట్టలు వదిలి మానవుడు కొత్త బట్టలు ఎలా దరిస్తాడో, అలాగే ఆత్మ అయిన నువ్వు ముసలిదై పోయిన పాత శరీరాన్ని వదిలి కొత్త శరీరాన్ని ధరిస్తున్నావు. ఈ శ్లోకాన్ని బట్టి చూసినా నువ్వు ఆత్మ అన్నది అర్థమవుతుంది.

అలాగే ఇంకొక శ్లోకం

**శ్లో॥ దేహినో స్మి న్యథా దేహే కౌమారం యౌవనం జరా ।**
**తథా దేహాంతరప్రాప్తి ర్ధీర స్తత్ర న ముహ్యతి ॥ (భ.గీ.2-13)**

తా: అంటే మానవుని శరీరానికి బాల్యము, యవ్వనము, వార్ధక్యము అను అవస్థలు ఎలా అనివార్యంగా కలుగుతున్నాయో! ఆ రకంగానే మరణానంతరం మరొక శరీరం పొందటం కూడా జరుగుతుంది.

అందుచేత ఇంకో శరీరం వచ్చేటప్పుడు ఎందుకు ఏడుస్తావు? నువ్వు ఏమన్నా పర్మినెంట్ గా వచ్చావా? ఈ మధ్యేగా శరీరం తెచ్చుకున్నావు? ఈ శరీరంలో నువ్వేదో యుగయుగాల నుంచి ఉన్నట్టు... పోతుందని బాధపడతావు. పోతే పోనీ మళ్లా ఇంకొకటి వస్తుంది. ఈ విషయంలో జ్ఞాని అయినవాడు ఎంత మాత్రం మోహాన్ని చెందడు అని శ్రీ కృష్ణులవారు చెప్పారుగా.

పై వాటిని బట్టి నేను ఆత్మ అని స్పష్టంగా తెలుస్తుంది. మరి నువ్వు ఆత్మవై వుండి నేను దేహం అనే భావం తోటే ఎందుకు ఉంటున్నావు? ఎందుకు నేను దేహం అన్నట్టుగా జీవిస్తున్నావు? దేహానికే ఎందుకు ప్రాముఖ్యం

ఇస్తున్నావు? నీకు ఇవ్వబడినటువంటి సమయం, నీ శరీరానికి ఇవ్వబడిన శక్తులు, ఈ జీవితం అన్ని శరీరం కోసమే ఎందుకు వినియోగిస్తున్నావు? అంటే శరీరం నేను అని అనుకోబట్టే కదా?

అందుచేత ఎంతసేపూ శరీరం కోసమే అంటే శారీరక సుఖం, శారీరక ఆరోగ్యం, శరీర అందం, శరీర సౌష్టవం, శరీరం యొక్క గొప్పతనం కోసమే ఎందుకు ప్రాముఖ్యం ఇస్తున్నాను? అనే ప్రశ్న వేసుకోవాలి. ఒక ప్రక్క నేను ఆత్మ అని తెలుసుకుంటున్నావు, ఇంకో ప్రక్క శరీరానికే ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తున్నావు.

దీనికి ముఖ్య కారణం మాయ అని చెప్పుకోవచ్చు. అందుచేత మాయ అంటే ఏమిటి? ఆ మాయలోంచి ఎలా బయట పడాలి? అన్నది తెలుసుకోవాలి. ఈ మాయ గురించి పత్రి గారు అద్భుతంగా వివరణ ఇచ్చారు, దాన్ని ఇప్పుడు మనం తెలుసుకుందాం.

మాయ అనే పదానికి పత్రిగారు ఇచ్చిన నిర్వచనం

"యామా సా మాయ" అన్నారు.

యా అంటే ఏదైతే, మా అంటే లేదో, సా అంటే అది అంటే దాన్ని మాయ అని అంటారు. అంటే ఏదైతే లేదో, అంటే దేనికైతే ఆస్తికత లేదో దానికి మాయ అని పేరు. గుర్తుపెట్టుకోండి లేని దాన్ని ఉందనుకోవటమే మాయ.

పత్రి గారు ఇంకా ఏమి చెప్పారంటే ప్రపంచంలో నిజానికి రెండే రెండు వస్తువులు మాయ. ఒకటి చావు అనే భావన అంటే చనిపోతాను అనే భావన.

రెండవది నేను వేరు, నువ్వు వేరు అనే భావన. ప్రతి ఒక్కళ్ళు అనుకుంటారు నేను వేరు, నా పక్కవాడు వేరు, ఆ కులం వాడు వేరు, ఆ మతం వాడు వేరు అని. ఈ భావం కూడా మాయే. మరి దీని నుంచి బయటపడాలంటే? ముందు చావు అన్నది ఎక్కడా లేని విషయం అని తెలుసుకోవాలి. ఉన్నదల్లా అంతంలేని రూపాంతరీకరణ, పరిణామక్రమం అంటే మారుతూ ఉంటుంది అని తెలుసుకోవాలి.

దీనికి అంతము ఉండదు, అలా మారుతూనే ఉంటుంది, అలా పరిణామ

క్రమంలో మార్పులు చెందుతూ ఉంటాయి. అందుచేత ఎక్కడా చావు లేదు అని తెలుసుకున్న వాడే మాయ లో నుంచి బయట పడిన వాడు.

మరి ఇది ఎలా తెలుస్తుంది? అంటే మరణించక ముందే మరణించిన వాడికి తెలుస్తుంది. అలాగే "అహం బ్రహ్మోస్మి – నేనే ఆ బ్రహ్మ" ను.

"తత్వమసి – నువ్వు అదే". అంటే "నేను అదే – నువ్వు అదే". ఇది కూడా తెలుసుకోవాలి.

"మమాత్మ సర్వ భూతాత్మ" అని తెలుసుకున్న వాడే మాయ లో నుంచి బయట పడిన వాడు. అంతేకాదు ఎవరైతే దేహ భ్రాంతిలో ఉంటాడో! వాడు మాయ లో చిక్కిన వాడు. నేను ఆత్మను, నేను దేహం కాదు అన్న జ్ఞానం ఉన్న వాడే మాయలో లేని వాడు. మరి ఈ స్థితి అంటే ఈ భ్రాంతి ధ్యానం ద్వారానే తొలగిపోతుంది. ధ్యానం ద్వారానే ''మమాత్మ సర్వ భూతాత్మ'' అని తెలుసుకుంటాము, మాయలో నుంచి బయట పడతాము.

అందుచేత గుర్తుపెట్టుకోండి జీవుడు మాయలో పుట్టి, మాయా జగత్తులో జీవిస్తూ, మాయా మర్మం తెలుసుకోలేక తనువులు చాలిస్తున్నాడు.

జీవుడు అంటే శరీరం తీసుకున్న ఆత్మ. మాయ జగత్తు అంటే ఏది వుండనిది, కానీ అన్ని ఉన్నట్టుగా ఉంటాయి. గుర్తుపెట్టుకోండి పత్రి గారు ఏం చెప్పారంటే? ఎవరైతే తమోగుణము, రజోగుణము, సాత్విక గుణాలలో ఉంటారో! వారు మాయలోనే వుంటారు. ఈ మాయ లో నుంచి బయట పడాలంటే? ఈ మూడు గుణాలు దాటాలి.

అందుకనే నేను ఎప్పుడూ చెప్తూ ఉంటాను సాత్విక గుణాన్ని కూడా అధిగమించాలి అని. ముందు సాత్విక గుణం లోకి రమ్మంటాను. తర్వాత దాన్ని కూడా అధిగమించాలంటాను. శుద్ధ సాత్వికం లోకి మనం చేరుకొని నిర్గుణం లోకి మనం వెళ్ళగలిగితే, అప్పుడు మనం మాయ లో నుంచి బయట పడతాం.

అందుచేత గుర్తుపెట్టుకోండి ఎప్పుడైతే మనం "శ్వాస మీద ధ్యాస" ద్వారా నిర్గుణంలోకి చేరుకుంటామో! అప్పుడు మనం మాయలో నుంచి బయట పడతాం. గుర్తుపెట్టుకోండి **"మాయ మనల్ని బంధిస్తుంది, జ్ఞానం ఆ బంధం నుంచి విడిపిస్తుంది".** అందుకే పత్రి గారు జ్ఞానం సంపాదించుకోండి

అంటారు. ధ్యానం చెయ్యండి అంటారు. "ధ్యానం వల్లనే జ్ఞానం" అంటారు.

అందుచేత ధ్యానం అన్నది అనుభవాలు, రోగాలు కోసం కాదు, జ్ఞానం సంపాదించుకోవడానికని తెలుసుకోవాలి. అందుచేత ధ్యానమార్గం అంటే "శ్వాస మీద ధ్యాస" తప్ప ఇంక ఏ మార్గం ద్వారా జ్ఞానం పొందలేము. అందుచేత తెలుసుకోండి ఈ ఆత్మజ్ఞానం పొందటం వల్లనే ఆత్మానందం, లేకపోతే కష్టాల కన్నీళ్లే.

నేను కొన్ని జూమ్ క్లాసులు చూసాను. ఆఖర్లో అనుభవాలు చెప్పండి అంటే? అందరూ కష్టాలు, రోగాలు చెప్పేవాళ్లే వుంటారు, కాని జ్ఞానం గురించి మాట్లాడే వాడు ఒక్కరు కనిపించరు. ఆలోచించండి! ఇంత గొప్ప ధ్యాన మార్గం లోకి వచ్చినా ఇంకా కష్టాల గురించేనా? ఎంత అజ్ఞానం లో ఉన్నారు.

నేను దేహం అని అనుకోవటం వల్లే కదా? మాయలో ఉండటం వల్లే కదా? నీకు ఆ కష్టాలు. అందుచేత ఈ జ్ఞానం లేకపోతే కష్టాల కన్నీళ్లే. ఎన్ని రకాల సాధనలు చేసినా సమస్యలే, ఒక సమస్య పోయినా ఇంకొకటి వస్తుంది, ఒక రోగం పోయినా ఇంకొకటి వస్తుంది, ఒక కష్టం పోయినా ఇంకొకటి వస్తుంది. జీవితం అయిపోతుంది కాని కష్టాలు పోవు. అందుచేత గుర్తుపెట్టుకోండి ఖచ్చితంగా జ్ఞానం సంపాదించుకోవలసిందే! నేను ఎవరో తెలుసుకోవలసిందే?

దానికి పత్రి గారు చెప్పిన ఈ నాలుగు ఆచరించవలసిందే.

1. శ్వాస మీద ధ్యాస ధ్యానం చెయ్యాలి, దానితో పాటు సాత్వికమైన శాకాహారం తీసుకోవాలి.


2. ఆత్మజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు చదవాలి. ముఖ్యంగా పత్రి గారి పుస్తకాలు చదవాలి.

3. ఆత్మజ్ఞానం బోధించే వారి సాంగత్యం చేయాలి. అంటే భీమవరం క్లాసులలో పాల్గొనాలి.

4. అలాగే మనం చేయగలిగిన ఆత్మ సేవలు చెయ్యాలి.

ఈ రకంగా చేసినప్పుడు తప్పనిసరిగా ఆత్మజ్ఞానులు అవుతారు . నేను ఎవరో తెలుసుకుంటారు? చనిపోయిన తర్వాత గొప్ప గొప్ప లోకాలకు చేరుకుంటారు.

బ్రహ్మర్షి పితామహ పత్రీజీ ఆశీస్సులతో..



**బ్రహ్మర్షి తటవర్తి రాఘవరావు** మరియు **బ్రహ్మవిద్వరిష్ఠ తటవర్తి రాజ్యలక్ష్మి గార్లు** అందిస్తున్న

# ఆత్మజ్ఞాన సందేశాలు

క్రింద ఇవ్వబడిన ప్రసార మాధ్యమాల ద్వారా వినవచ్చును మరియు చదవవచ్చును

## 1. Zoom మరియు YouTube :-

**a)** ప్రతిరోజూ ఉదయం **Zoom** లో **4 to 6.30 a.m. Silence Meditation** మరియు 6.30 to 7.30 a.m. వరకు **తటవర్తి దంపతుల ఆత్మజ్ఞాన సందేశాలు**

**Zoom I.D. :2413823868, Password : RAO**

**b)** పై కార్యక్రమము **6.30 to 7.30 a.m.** వరకు Youtubeలో కూడా Live ఇవ్వబడుతుంది.

**c)** ఎవరైతే **TVR & TRL Whatsapp** గ్రూపులో వుంటారో వారికి **Zoom Link & You Tube Links** మరియు తటవర్తి దంపతుల క్లాసుల వివరాలు పంపడం జరుగుతుంది. వారు **సింధూర: 8555995217** నెంబరు తప్పనిసరిగా **save** చేసుకోవాలి.

**d)** తటవర్తి వారి వాట్సాప్ గ్రూపులో జాయిన్ కావాలనుకునేవారు వీరిని సంప్రదించండి. సింధూర: 85559 95217, మధు: 78939 17364 లేకపోతే **www.tst.org.in Open** చేసిన తర్వాత **Join in Whatsapp group** లింక్ మీద నొక్కండి.

## 2.YouTube Channel లో ప్రసారమయ్యే కార్యక్రమములు :-

a) **Channel Name : Tatavarthy Veera Raghava Rao.** ఇందులో 2000 పైగా వీడియోలలో తటవర్తి దంపతుల సందేశాలు ఇవ్వడం జరిగింది.

b) అలాగే **PMC** వారు కూడా బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు గారి యొక్క **YouTube Channel** ప్రారంభించారు. **Channel Name : Brahmarshi Tatavarthy Veera Raghavarao**

c) తటవర్తి దంపతుల దగ్గర ట్రైనింగ్ అయిన మాస్టర్ల సందేశాల కొరకు **Tatavarty Spiritual Trainees** ఛానెల్‌లో చూడండి.

d) **Direct** గా **YouTube app** లోకి వెళ్ళి **search bar** లో **Tatavarthy Veera Raghava Rao** అని టైపు చేస్తే తటవర్తి దంపతుల అన్ని వీడియోలు చూడవచ్చు.

## 3. YouTube ఛానెల్‌ని subscribe చేసుకోవాలంటే :-

a) **Whatsapp group** లో మీకు పంపబడుతున్న **Youtube** లింక్ మీద నొక్కినప్పుడు **Tatavarthy Veera Raghava Rao** ఛానెల్ **open** అవుతుంది. **Open** అవ్వగానే **subcribe** కనిపిస్తుంది. దాని మీద నొక్కితే **subscribe** అవుతారు. ప్రక్కనే వున్న **bell button** నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

లేకపోతే www.tst.org.in/videos/ ఓపెన్ అయిన తరువాత I లో Tatavarthy Veera Raghava Rao పేరు మీద నొక్కండి. II & III లో వున్న పేరు మీద నొక్కండి. ఛానెల్స్ Open అవుతాయి. Open అవ్వగానే subcribe కనిపిస్తుంది. దాని మీద నొక్కితే subscribe అవుతారు. ప్రక్కనే వున్న bell button నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

## 4. తటవర్తి దంపతుల Website ద్వారా పొందే సమాచారము :-

**website address : www.tst.org.in**

a) తటవర్తి దంపతుల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాల వివరములు మరియు Google Maps Location తెలుసుకోవచ్చు.

b) తటవర్తి దంపతుల మొత్తం పుస్తకాలు PDF రూపంలో కలవు. వాటిని ఉచితంగా Download చేసుకోవచ్చు. ఈ పుస్తకాలు తెలుగు, కన్నడ, హిందీ మరియు ఇంగ్లీషు భాషలలో వున్నాయి.

c) తటవర్తి దంపతుల సందేశాలు Concept వారీగా YouTube Play lists రూపంలో ఇవ్వడం జరిగింది.

d) తటవర్తి దంపతుల సందేశాల సారాంశము కొటేషన్స్ రూపంలో ఇవ్వడం జరిగింది.

e) తటవర్తి దంపతుల ఫోటోలు కూడా చూడవచ్చు.

5. భీమవరంలో ప్రతి నెలా 1, 2, 3 తేదీలలో జరిగే ఉచిత ఆత్మజ్ఞాన శిక్షణా తరగతుల రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించవలసిన నెంబరు : **సింధూర, 8555995217**

## 6. ఆత్మజ్ఞాన పుస్తకాలు :

**పత్రీజీ వ్రాసిన సుమారు 50 పుస్తకాలను 7 పుస్తకములలో కూర్చబడినవి. సెట్ వెల - రూ.1,000/-లు**

**తటవర్తి రాఘవరావు గారి 40 పుస్తకాల సెట్ వెల - రూ.2,000/-లు**

### YouTube Play lists

**1) యోగవాశిష్టం - ఆత్మజ్ఞాని ప్రవర్తన ఎలా వుంటుంది?, (2) చివటం అమ్మవారి సందేశాలు-2 వీడియోలు, (3) ముమ్మిడివరం బాలయోగి సందేశాలు-12 వీడియోలు, (4) మాతా మాణిక్యేశ్వరి సందేశాలు-9 వీడియోలు, (5) షిరిడీ సాయి సందేశాలు-112 వీడియోలు, (6) పత్రీజీ జ్ఞాన సందేశాలు-37 వీడియోలు, (7) కోరికల వల్ల నష్టాలు-19 వీడియోలు, (8) దుఃఖం వల్ల లాభాలు-2 వీడియోలు, (9)విగ్రహారాధన-120 వీడియోలు, (10) మంత్రపుష్పం-23 వీడియోలు, (11) వికృతి - ప్రకృతి-సంస్కృతి-100 వీడియోలు, (12) గురువు యొక్క సహాయం-13 వీడియోలు, (13) భార్యాభర్తలు గొడవపడకూడదంటే? (14) మాస్టర్ ట్రైనింగ్ క్లాస్, (15) ధ్యానం-35 వీడియోలు, (16) స్త్రీ జన్మల్లో నేర్చుకొనేవి - పురుష జన్మల్లో నేర్చుకొనేవి, (17) దేవుడికి దయ లేదా దేవుడి దయ కలగాలంటే?-11 వీడియోలు, (18) ఉపమాన ధ్యాన సందేశాలు, (19) ఆరోగ్య సమస్యలు.**

పై పుస్తకముల కొరకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించండి

**తటవర్తి వీరరాఘవరావు గారు : 9440309812**

**మధు : 7893917364**

# తటవర్తి వీరరాఘవరావు గారి రచనలు

1) జీవితశాస్త్రం (మొదటి భాగం) - రూ.130/-
2) జీవితశాస్త్రం (రెండవ భాగం) - రూ.130/-
3) జీవిత సత్యాలు - రూ.130/-
4) భగవంతుడంటే - రూ.130/-
5) సత్యమార్గం - రూ.160/-
6) ఆత్మ శాస్త్రం - రూ.130/-
7) ధ్యాన శాస్త్రం - రూ.130/-
8) భగవద్గీతా సారం - శ్రీ కృష్ణ సందేశం - రూ.160/-
9) ధ్యాన శక్తి - రూ.130/-
10) తెలుసుకోండి - రూ.130/-
11) జీవిత సూక్ష్మాలు - రూ.130/-
12) మరణించకముందే మరణించాలి - రూ.130/-
13) మరోజన్మ (తటవర్తి రాజ్యలక్ష్మి) - రూ.160/-
14) "గైడింగ్" ధ్యానం ఎందుకు కాదు? - రూ.120/-
15) గీతాసందేశం - రూ.100/-
16) కర్మ సిద్ధాంతం - రూ.80/-
17) ధ్యానమంటే ? - రూ.80/-
18) ఆత్మజ్ఞానం ఎందుకు? - రూ.70/-
19) జ్ఞాన జ్యోతి - రూ.70/-
220) జ్ఞాన కుసుమాలు - రూ.70/-
21) దుఃఖ నివారణామార్గం - రూ.60/-
22) బ్రహ్మజ్ఞానం - రూ.60/-
23) త్రివిధాలు - రూ.60/-
24) ధ్యానం (పత్రీజీ) - రూ.60/-
25) ధ్యానం వల్లనే జ్ఞానం - రూ.60/-
26) అతీంద్రియ శక్తులు - రూ.60/-
27) శాస్త్రాల అర్థం- అంతరార్థం - రూ.60/-
28) విద్యార్థుల వికాసానికి ధ్యాన విద్య - రూ.60/-
29) భూతదయే దైవత్వం - రూ.60/-
30) ఆలోచించండి - రూ.60/-
31) షిరిడీ సాయి సందేశాలు - రూ.60/-
32) సంకల్పమంటే? - రూ.50/-
33) ఈ జీవితం ఎందుకు? - రూ.50/-
34) ఆశ్చర్యం... ఆశ్చర్యం - రూ.50/-
35) నిర్వాణ మార్గం - రూ.50/-
36) ఆర్థిక పరిస్థితి పెంచుకోవాలంటే - రూ.50/-
37) సత్యం - రూ.40/-
38) చక్రాలు - రూ.40/-
39) భాగవత సన్నివేశాల అంతరార్థం - రూ.40/-
40) మౌన ధ్యానం - రూ.40/-
41) మనం ఇహలోకవాసులమా? పరలోకవాసులమా? - రూ.20/-
42) శాకాహారమే మానవాహారం - రూ.15/-
43) అహింస మరియు శాఖాహారం - రూ.15/-

పుస్తకముల కొరకు :

**తటవర్తి వీర రాఘవరావు,**
తటవర్తివారి వీధి, భీమవరం-1. ప॥గో॥జిల్లా. ఆం.ప్ర.
సెల్ : 9440309812, 9490171853



పత్రీజీ ఏమన్నారంటే? నిరంతర ధ్యాన సాధన వల్ల నాడీమండల ప్రక్షాళన జరిగితే మనకి శక్తులు, సిద్ధులు సిద్ధిస్తాయి. నిజానికి మూలాధార, స్వాధిష్ఠాన, మణిపూరక, అనాహత, విశుద్ధ, ఆజ్ఞ అనే పదాలు మనిషి యొక్క వివిధ మనోస్థాయిలని సూచిస్తాయి గాని అంతకన్నా ఏమిలేదు. ధ్యాన సాధన చేస్తూ ఆలోచనారహిత స్థితికి చేరుతూ వుంటే అపారంగా విశ్వశక్తి ప్రవేశించి మన పూర్వ పాపకర్మల ప్రతిరూపమైన మలిన నాడీమండలాన్ని శుద్ధి చేస్తుంది, ఈ ప్రక్షాళననే మిడిమిడి ధ్యాన అభ్యాసకులు కుండలిని ఉత్తేజితం అంటారు అని పత్రీజీ చెప్పడం జరిగింది.

– తటవర్తి వీరరాఘవరావు

రూ.40/-